పట్ట పగలు ఇంట్లో చోరీ

భారీగా బంగారం, వెండి ఆభరణాలు, నగదు అపహరణ?

నర్సింహులపేట, జనవరి 6 : మండల కేంద్రంలో సోమవారం పట్ట పగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎర నాగి సీతారాములు పెద్ద కుమారుడు హాస్పిటల్‌కు వెళ్లగా చిన్న కుమారుడు, ఉద్యోగ రీత్య వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి పెద్ద మొత్తంలో బంగారం, వెండి నగలతోపాటు నగదు అపహరించినట్లు తెలిసింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ కోసం ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఎస్సై సురేశ్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్ పరిశీలించిన తర్వాత పలు విషయాలు తేలనున్నాయి.

స్టైకింగ్ ఫోర్స్ ఉద్యోగి మృతి

వీరస్వామి (ఫైల్)

గంగారం, జనవరి 6: అటవీ శాఖలో స్టైకింగ్ ఫోర్స్ విభాగంలో పదేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగి అనారోగ్యంతో మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని కొత్తగుంపునకు చెందిన ముడిగ వీరస్వామి(43) రెండు నెలల క్రితం అనారోగ్యం పాలయ్యాడు. వైద్యం పొంది కోలుకొని తిరిగి విధుల్లో చేరాడు. ఆదివారం ఇంటి వద్ద అస్వస్థత గురవగా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం హాస్పిటల్‌లో మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

పురుగులమందు తాగి ఆత్మహత్య

సుక్య (ఫైల్)

ఇనుగుర్తి, జనవరి 6: పురుగులమందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పెద్దతండా జీపీలో సోమవారం జరిగింది. నెల్లికుదురు ఎస్సై రమేశ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన లావుడియా సుక్య(44) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో భార్య బుజ్జి సోమవారం ఉదయం సుక్యను మందలించగా క్షణికావేశంతో పురుగులమందు తాగాడు. దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

సేవియా (ఫైల్)

కురవి, జనవరి 6: ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతిచెందిన ఘటన మండలంలోని నేరడ శివారు చీమ్లాతండా, బంగ్యాతండా నడుమ సోమవారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. చీమ్లాతండాకు చెందిన దారావత్ సేవియా(42) రాయినిపట్నం వద్ద చికెన్‌షాప్ పెట్టుకొని జీవిస్తున్నాడు. బంగ్యాతండాలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాయినిపట్నంకు వస్తున్నాడు. అదే సమయంలో కురవి నుంచి బంగ్యాతండాకు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొంది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కుమారులు సన్నీ, బన్నీ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★ URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVES JOB LOCATION: HANAMKONDA, CONTACT: +91 9398286149.

NTW-7708

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తొర్రూరు: ఖమ్మం – వరంగల్ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తొర్రూరు: పెద్దవంగరలో వలిగొండ – తొర్రూరు రహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా


డోర్నకల్: గాంధీ సెంటర్ రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదు
- మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్
- కేసముద్రంలో మార్కెట్ ఎదుట నిరసన
- జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా

కేసముద్రం: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

కేసముద్రం, జనవరి 6: రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని మోసం చేసిన రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఎకరానికి రూ.12వేలు మాత్రమే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎకరానికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఇవ్వకుండా రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న మాటలు నీటిమూటలుగా మారాయన్నారు. రైతుభరోసా, రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. రైతు బంధు పథకం ద్వారా పంటల పెట్టుబడి సాయంగా డబ్బులు అందించి కేసీఆర్ రైతు బాంధవుడిగా నిలిచారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ నజీర్‌అహ్మద్, కముటం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ దీకొండ వెంకన్న, మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీశ్‌నాయక్, మోడెం రవీందర్‌గౌడ్, గుడుగు కొమ్మన్న, బీఆర్ఎస్ నాయకులు ఊకంటి యాకుబ్‌రెడ్డి, సట్ల వెంకన్న, దార్ల రామ్మూర్తి, గుగులోత్ వీరూనాయక్, ఘనపాపరు రమేశ్, సంజీవ, అన్నెపాక వెంకన్న, కొమ్ము రాహుల్, గడ్డం యాకమూర్తి, లింగాల పిచ్చయ్య, బానోత్ వెంకన్న ఉన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

తొర్రూరు/పెద్దవంగర: హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఈదురు ఐలయ్య, తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెద్దవంగర, తొర్రూరు మండలాల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ 2022 మే 6న రాహుల్‌గాంధీ, ఖర్గే, ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి రైతుభరోసా పథకం కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తామంటూ రైతు డిక్లరేషన్‌లో ప్రకటించారని తెలిపారు. కానీ ఇప్పుడు రూ.12వేలు ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10వేలు ఇస్తోంది.. తాము అధికారంలోకి వస్తే రూ.15వేలు ఇస్తామని నాడు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బోనస్ బోగస్ అయ్యింది, నాడు దొడ్డు వడ్లు, సన్నాలకు బోనస్ ఇస్తామని నేడు సన్నాలకే బోనస్ ఇచ్చి, అది కూడా 30శాతానికే చెల్లించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యాదగిరిరావు, ప్రదీప్‌రెడ్డి, భాస్కర్‌రావు, వెంకన్న, శ్రీనివాస్, శంకర్, విజయ, కాలునాయక్, ఆశయ్య, వినయ్, సంజయ్, రవి, పటేల్‌నాయక్, రఘు, భిక్షపతి, హరీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

రైతులకు రూ.15వేలు ఇవ్వాలి

డోర్నకల్: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకం కింద రూ.15వేలు ఇవ్వాలని మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డోర్నకల్ గాంధీ సెంటర్ రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తూ, నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, మహాలక్ష్మి పథకం రూ.2,500 ఇవ్వలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు బానోత్ పాండునాయక్, గుగులోత్ శ్రీనివాస్, బోయినపల్లి వెంకన్న, బాలాజీ, వార్డు కౌన్సిలర్ కొండేటి హేమచంద్రశేఖర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మారబోయిన రాంభద్రం, షేక్ అజిత్‌మియా, పార్టీ నాయకులు నంజ్యాల మధు, కొత్త వీరన్న, కాలా యశోధర్ జైన్, గుగులోత్ దేవీశంకర్, ధరంసోత్ శంకర్, మోహన్, గౌస్, కందుల మధు, రేపాకుల కృష్ణ, హున్యానాయక్, చంటి పాల్గొన్నారు.

నర్సింహులపేట: రైతులతో కలిసి పొలంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆరు గ్యారెంటీలతో మోసం

గార్ల: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మాణ్ నాయక్ అన్నారు. రైతుభరోసా పథకం కింద రూ.15వేలు ఇవ్వాలని సోమవారం పార్టీ శ్రేణులు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు ఏ ఒక్క పథకం అందలేదన్నారు. మాజీ ఎంపీటీసీ శీలంవెట్టి రమేశ్, మీగడ శ్రీనివాస్, ఉమేశ్, ముంగి రాములు పాల్గొన్నారు.

రూ.12వేలు ప్రకటించడం సిగ్గుచేటు

నర్సింహులపేట: రైతులను నమ్మించి ఓట్లు దండుకుని ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి రూ.12వేలు ప్రకటించడం సిగ్గు చేటని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పొలంలో రైతులతో కలిసి నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి, రెండు పంటలకు నయా పైసా ఇవ్వకుండా ఎగ్గొట్టి, ఇప్పుడు రూ.12వేలు ప్రకటించిందన్నారు. వరంగల్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు బండి రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ బండ భిక్షంరెడ్డి, నాగన్న, మదార్, రామకృష్ణ, నవీన్, నరసింహారెడ్డి, రమేశ్, నర్సయ్య, రామస్వామి, హోంజీ ఉన్నారు.

మరో మోసం బహిర్గతమైంది

నెల్లికుదురు: కాంగ్రెస్ ప్రభుత్వ మరో మోసం బహిర్గమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా పథకం కింద రూ.15వేలు ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు రూ.12వేలు ప్రకటించడంపై సోమవారం పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు ఇప్పటికైనా గ్రహించాలని కోరారు. కేసీఆర్‌తోనే రైతులకు లబ్ధి జరుగుతుందని, తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యాసం రమేశ్, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బీఆర్ఎస్ నాయకులు బత్తిని అనిల్, బానోత్ భీముడు, రామచంద్రు ఉన్నారు.

నెల్లికుదురు: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గార్ల: ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న పార్టీ నాయకులు

జీపీ ఖాతా నుంచి అక్రమంగా రూ.1.10లక్షలు డ్రా

బొమ్మకల్లు జీపీ ఖాతాలో తిరిగి డిపాజిట్ చేసిన తొర్రూరు ఎంపీడీవో

తొర్రూరు/పెద్దవంగర, జనవరి 6: గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతా నుంచి ఎంపీడీఓ అక్రమంగా రూ.1.10లక్షలు విత్‌డ్రా చేసి.. తిరిగి డిపాజిట్ చేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మకల్లు గ్రామ పంచాయతీ ఖాతాలో నుంచి ఈనెల 4న రూ.1.10లక్షలు డ్రా అయినట్లు పంచాయతీ కార్యదర్శి సెల్‌కు మెసేజ్ వచ్చింది. దీంతో ఖంగుతిన్న అతడు వెంటనే ఎస్‌బీఐ తొర్రూరు శాఖ అధికారులను సంప్రదించి, పెద్దవంగర ఎంపీడీవోకు సమాచారం అందించాడు. తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావు విత్‌డ్రా చేసుకున్నట్లు బ్యాంకు అధికారులు సమాధానం చెప్పారు. నగదు డ్రా కోసం చేసిన దరఖాస్తును చూపారు. అయితే, ఆ నగదును తిరిగి సోమవారం జీపీ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఖాతా నుంచి నగదు అక్రమంగా డ్రా చేసిన విషయంపై జడ్పీ సీఈవోకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

హరీశ్‌రావును కలిసిన మాజీ ఎంపీ కవిత

హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న మాజీ ఎంపీ కవిత

మహబూబాబాద్ రూరల్/కేసముద్రం, జనవరి 6 : మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీశ్‌రావును సోమవారం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, కేసముద్రం మండలంలోని తాళ్లపూసపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రావుల రవిచందర్‌రెడ్డి మోకాలి శస్త్ర చికిత్స చేయించుకోగా మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు సోమవారం హైదరాబాద్‌లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

మహబూబాబాద్ రూరల్, జనవరి 6 : విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. రూరల్ ఎస్సై దీపికా తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మోట్లతండా గ్రామ పంచాయతీకి చెందిన చెన్నబోయిన వెంకన్న(50) కూలీ పనులు చేస్తూ జీవించేవాడు. అదే గ్రామానికి చెందిన వర్రె ఉప్పలయ్య, బాదావత్ చంద్రు గ్రామ శివారులో వేరుశనగ, మిర్చి తోట వేశారు. కోతుల బెడద ఉండటంతో చేను చుట్టూ విద్యుత్‌వైరు అమర్చాడు. వెంకన్నను చేను కాపలా పెట్టుకోగా సోమవారం ఉదయం చేనుకు పోతుండగా విద్యుత్ వైర్లు తాకి షాక్‌కు గురై అక్కడిక్కడే మృతిచెందాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు ఉప్పలయ్య, చంద్రుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

గూడూరు, డిసెంబర్ 6: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొల్లాపురానికి చెందిన ఊరుగొండ వెంకన్న(55) మొదటి భార్యకు ఇద్దరు సంతానం తర్వాత ఆమె చనిపోగా రెండో వివాహం చేసుకున్నాడు. రెండో భార్యతో గొడవలు జరుగుతుండగా మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి గ్రామానికి వచ్చాడు. మళ్లీ గొడవ జరగడంతో మొదటి భార్య కుమారుడు హైదరాబాద్‌లో ఉండగా వెళ్లాడు. అక్కడ సోమవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగులమందు తాగి మృతిచెందాడు. సోమవారం అంత్యక్రియలు చేశారు. మృతుడి కుమారుడు గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైలుకింద పడి వృద్ధుడి ఆత్మహత్య

గార్ల, జనవరి 6: అనారోగ్య సమస్యలతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండల కేంద్రంలో జరిగింది. జీఆర్‌పీ ఎస్సై సురేశ్ తెలిపిన కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గొర్రె కృష్ణమూర్తి(71) అనారోగ్య సమస్యలు తాళలేక హైదరాబాద్‌లో హాస్పిటల్‌కు వెళ్తున్నట్లు చెప్పి ఆదివారం రాంపురం సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఇనుగుర్తి, జనవరి 6: మండలంలోని లాలుతండా జీపీకి చెందిన జరుపుల తుల్చానాయక్(85) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ ఇనుగుర్తి గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ నరేందర్, రాము, భిక్షపతి, రమేశ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో నామినేటెడ్ రగడ

- వలస నేతకు పోస్టు ఇచ్చారంటూ ప్రచారం
- కొత్త వారికి ప్రాధాన్యంపై పాత శ్రేణుల ఆగ్రహం
- నిరసన చేపట్టేందుకు నిర్ణయం.. పార్టీ పెద్దల ఒత్తిడితో విరమణ
- మరోసారి బయటపడిన వర్గపోరు

అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టేందుకు సిద్ధమైన కాంగ్రెస్ నాయకులు

కేసముద్రం, జనవరి 6 : కాంగ్రెస్‌లో నామినేటెడ్ పోస్టుల రగడ మొదలైంది. వర్గపోరు మరోసారి బయటపడింది. ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికి ప్రాధాన్యం ఇవ్వడంపై పాత నేతలు ఆగ్రహంగా ఉన్నారు. అందరూ ఏకమై నిరసన చేపట్టేందుకు నిర్ణయించారు. విషయాల్లోకి వెళ్తే.. మండలంలో కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన నాయకుడికి డివిజన్ స్థాయిలో నామినేటెడ్ పోస్టు వచ్చిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీంతో ఏళ్లుగా పార్టీని పట్టుకొని ఉన్న పాత నేతలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. తమకు పార్టీలో గుర్తింపులేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాధాన్యత దక్కని పాత కాంగ్రెస్ నేతలంతా ఒక్కటై కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ విషయం పార్టీ పెద్దలకు తెలియడంతో వారికి ఫోన్లు చేసి ఒత్తిడి చేయడంతో చివరి నిమిషంలో నిరసనను విరమించారు. అయినప్పటికీ మహబూబాబాద్‌కు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిశారు.

బయటపడిన వర్గ పోరు

కేసముద్రం కాంగ్రెస్ నాయకులు మూడు గ్రూపులుగా విడిపోయారనే ప్రచారం జరుగుతున్నది. ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ వర్గాలుగా కొందరు నాయకులు మండలంలో చలామణి అవుతున్నారు. అయితే నరేందర్‌రెడ్డి, బలరాం నాయక్ వర్గాలు కలిసి పనిచేస్తుండగా మురళీనాయక్ వర్గం మాత్రం వేరేగా ఉంటున్నది. ఇటీవల ఎమ్మెల్యే తన జన్మదినం సందర్భంగా ప్రత్యర్థి వర్గం నిర్వహించిన కార్యక్రమానికి హాజరు కాకుండా వారి ముందు నుంచే వెళ్లిపోవడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే ఎమ్మెల్యే వర్గం అని చెప్పుకునే నాయకులు మళ్లీ టెంట్ వేసి నిరసన చేపట్టేందుకు యత్నించడంతో మురళీనాయక్ ఆదేశాల మేరకే ఇదంతా చేస్తున్నారనే ప్రచారం మండలంలో జోరుగా సాగుతున్నది.

'ప్రజావాణి' దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న లంబాడీ హక్కుల పోరాట సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్, జనవరి 6 : ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. గూడూరు మండలం చిన్నఎల్లాపురంలో గతంలో ఇల్లు నిర్మించుకోగా బిల్లు రాలేదని, బిల్లు మంజూరు చేయాలని మల్లయ్య కోరుతూ విన్నవించారు. తొర్రూరుకు చెందిన మందుల సుగుణమ్మ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత గ్యాస్ సౌకర్యం కల్పించాలని, మండలంలోని కంబాలపల్లికి చెందిన సోమలక్ష్మి, ఎర్రమ్మ, పద్మ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయలేదని ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా అధికారులు మధుసూదన్‌రాజ్, నరసింహస్వామి, సుబ్బారావు, మరియన్న, విజయనిర్మల, సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి

మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని తెలిపారు. అధికారులు సర్వే చేసి ఆ భూమిని సంరక్షించాలని, అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బానోత్ విష్ణు నాయక్, శివవర్మనాయక్, రాందాస్‌నాయక్, బాలు, సోమాజీ, శ్రీను, చంద్రశేఖర్, కిరణ్, చిట్యా పాల్గొన్నారు.

అక్రమ దందాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలి

వేదికపై నిద్రపోతున్న నర్సింహులపేట ఎంపీడీవో మాధవి

నర్సింహులపేట/దంతాలపల్లి, నవంబర్ 6: అక్రమ దందాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ ఆదేశించారు. సోమవారం మండలంలోని పడమటిగూడెం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. నర్సింహులపేట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు ఎవరూ అక్రమ దందాలు చేయొద్దని, అలాంటి వారు తనకు ఫోన్ చేయొద్దని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక అందించడం జరుగుతుందని, రాత్రి వేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఏవో వినయ్‌కుమార్ పాల్గొన్నారు. కాగా దంతాలపల్లి రైతు వేదికలో 20మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే మండలంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల ప్రత్యేకధికారులు వారంలో రెండు సార్లు గ్రామాలను సందర్శించాలన్నారు. విద్యుత్ అధికారులు రైతులను నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. దంతాలపల్లి తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివేక్ రాం, ఏవో వహిని, ఆర్ఐ నజీమొద్దీన్, డీఈలు మధుసూదన్, వినయ్, పీఏసీఎస్ చైర్మన్ సంపెంట రాము, ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్ పాల్గొన్నారు.

పాలాభిషేకాలు సరే.. రైతు భరోసా ఏది? – ఎమ్మెల్యేను నిలదీసిన మహిళ

రైతుభరోసా ప్రకటించిన సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యే పాలతో అభిషేకం చేస్తుండగా ఓ మహిళ ప్రశ్నించారు. దాట్ల గ్రామానికి చెందిన రేసు పద్మ పాలాభిషేకాలు సరేగాని